




పొగాకు యజమాన్య పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు : సిటిఆర్ఐ సూచనల మేరకు పొగాకు సాగులో మెళకువలు పాటించాలని పొగాకు బోర్డు ప్రాంతీయ కార్యాలయ అధికారి ఎం.లక్ష్మణ రావు రైతులకు సూచించారు. మంగళవారం ఆయన వలేటి వారిపాలెం మండలంలోని బంగారక్క పాలెం పొగాకు రైతులకు నారుమళ్లు, పొగకు ఉత్పత్తిలో చేపట్టాల్సిన యజమాన్య పద్ధతులు పై శిక్షణ ,పంట నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్ ఎం లక్ష్మణరావు , ఐటిసి ప్రతినిధి ప్రవీణ్ బాబు, జి పి ఐ రవి కుమార్ పాల్గొని రైతులకు పలు సూచ నలు చేశారు.



లక్ష్మణరావు మాట్లాడుతూ నాణ్యమైన న్నారును తగిన సమయంలో నాటలన్నారు .సమగ్ర సస్య రక్షణ చర్యలు ,ఉత్తమ యాజ మాన్య పద్ధతులు పాటిస్తూ మంచి దిగుబడుతో పాటు నాణ్యమైన పొగా కును ఉత్పతి చేయవచ్చున్నారు. రాజ్‌గోపాల్ మాట్లాడుతూ రసాయనిక ఎరువులు ,పురుగు మందులు వాడకంలో జాగ్రత్తలు పాటించాలన్నారు.

ఉదయగిరి ప్రాంత అభివృద్ధి ఏదీ..!



పాదయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

- పాలకులు మాటలతో మభ్యపెడుతున్నారు..
- 13న భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తాం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- ఘనంగా రెండో బృందం పాదయాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-సీతారాపురం

వెనుకబడిన ఉదయగిరి ప్రాంత అభివృద్ధి ఏమీ కనిపించడం లేదని, శిలాఫలకాలకే పరిమితమైందని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీని వాసరావు విమర్శించారు. జిల్లా సమగ్రాభివద్ధి కోరుతూ జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో మూడు బృందాలు పాదయాత్రలకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా రెండో పాదయాత్రను మంగళవారం సీతారామపురం మండలం, బసినేనిపల్లి గ్రామంలో వి. శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ పాదయాత్రలో పాల్గొనేందుకు నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి ప్రాంతం ఎంతో వెనకబడి ఉందన్నారు. వలసలకు నిలయంగా ఆ ప్రాంతం ఉందన్నారు. ఈ ప్రాం తంలోని సీతారామసాగర్ ప్రాజెక్ట్ కోసం ఎంతో కాలంగా సిపిఎం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఇంతవరకు ఆ ప్రాజెక్టు నిర్మాణంపై అతిగతి లేదన్నారు. రాష్ట్రంలో అభివద్ధి లేకపోగా శిలాఫలకాలు మాత్రం మిగిలాయన్నారు. పాలకులు మాటలతో ఇక్కడ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఇప్పటికైనా సీతారామసాగర్ ప్రాజెక్టును నిర్మించి ఇక్కడి పేదల కలలను సాకారం చేయాలన్నారు. కరువు సహాయక కార్యక్రమాలు చేపట్టి ఇన్పుట్ సబ్సిడీలను ఇచ్చిన రుణాలను రద్దు చేయాల న్నారు. కేంద్రం నుంచి ఉచిత బీమా పథకాన్ని తీసుకొచ్చి నష్టపోయిన రైతులందరినీ ఆదుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు పని కల్పించి నిర్దిష్టమైన కనీస వేతనాన్ని అందజేస్తే వలసలను నివారించొచ్చన్నారు. ఈనెల 13న నెల్లూరులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, అనంతరం వచ్చే నెల 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరిని సమీకరించి భారీ బహిరంగ సభ నిర్వహించి ప్రజారక్షణ భేరి పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. తాగునీరు లేక ఉదయగిరి ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇక్కడి ప్రాజెక్టులను పూర్తి చేసి వలసలను నివారించాలన్నారు. ఇక్కడి కరువు ప్రాంతాల రైతులను ఆదుకోవడానికి రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకతి సహకరిస్తున్నా, పాలకుల నిర్లక్ష్యం వల్లనే రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. అభివద్ధి అంటూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారే తప్ప ఎక్కడా పనులు జరగినట్లు కనిపిం చడంలేదన్నారు. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి తమకు కావాల్సిన వనరుల కోసం పోరాడాల న్నారు. కష్టా జలాలను శ్రీశైలం వద్ద నుంచి కాలువ ద్వారా వెలుగొండ ప్రాజెక్టుకు మరొక కాలువ ద్వారా సీతారామ సాగర్‌ను నిర్మించి నీరు అందిస్తే ఉదయగిరి, ఆత్మకూరు, కడప జిల్లాలోని కొన్ని ప్రాంతాలు ప్రకాశం జిల్లాలోని కొన్ని ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు నత్తనడకన జరుగుతున్నాయన్నారు. అక్కడ భూముల కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వలేదన్నారు. పనులు నిదానంగా జరుగుతు న్నాయన్నారు. సీతారామసాగర్ పనులు కనీసం చేపట్టకపోవడం పట్ల ఇక్కడి ప్రాంత ప్రజలపై పాలకులు చిన్న చూపు చూపుతున్నారని అభిప్రా యపడ్డారు. ఉదయగిరి నియోజకవర్గ అభివద్ధికి ఇప్పటివరకు ఎటువంటి ప్రణాళికలు రూపొందించలేదన్నారు. అందువల్ల వెనుకబడిన మెట్ట ప్రాంతమైన మండలంలోని బసినేని పల్లి గ్రామం నుంచి తమ పోరాటాన్ని ప్రారంభిస్తున్నామన్నారు జిల్లా సమగ్ర అభివద్ధి సాధన కోసం భవిష్యత్తు కార్యకారణ రూపొందిస్తామన్నారు. రైతు, వ్యవసాయ, కార్మిక ,కర్షక, ఉద్యోగ ఉపాధ్యాయ అన్ని సంఘాలతో ఇతర నాయకులతో మేధావులతో చర్చించి వారిని కలుపుకొని పోయి పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. కేంద్రంలో అధికారంలోని మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కటారి అజయ్ కుమార్, మూలె వెంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు ముత్యాల గురునాథం, లక్ష్మీపతి, ఎం.పుల్లయ్య, జి. నాగేశ్వరరావు, నాయకులు కాకు వెంకటయ్య, కోడె రమణయ్య, ఫరుద్దీన్ బాషా, దుత్తలూరు సిపిఎం నాయకులు మల్లికార్జున, రసూల్ సాహెబ్, నాయకుడు నరసింహ, ఐద్వా నాయకురాలు ప్రమీలమ్మ, కామాక్షమ్మ, శ్యామలమ్మ పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం : కాకాణి

వెంకటాచలం : సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.వెంకటాచలం మండలం, నిడిగుంట పాలెం జెడ్పి హైస్కూల్లో మంగళవారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును మంత్రి పరిశీలించారు. తొలుత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందుల పంపిణీ కౌంటర్‌ను పరిశీలించిన మంత్రి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భద్రత కల్పిం చాలన్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందం అందించాలనే గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని చెప్పారు. డిఎంహెచ్ఓ పెంచలయ్య, డిఎల్డిఓ వసుమతి, ఎంపిడిఓ వెంక టరమేష్, పంచాయతీ కార్యదర్శి మంజుల, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకట శేషయ్య, ఉప ఎంపిపి కోదండరామిరెడ్డి, మండల కన్వీనర్ మోహన్‌నాయుడు, సర్పంచ్ ఎఏడుకొండలు పాల్గొన్నారు.



గుడ్లూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గుడ్లూరు - 2 సచివాల యంలో వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ వైద్యశాలలు నిర్వహించే వైద్య శిబిరానికి పిల్లలు పెద్దలు అందరూ చేరుకొని వైద్య పరీక్షలు చేయించుకొని వ్యాధి నివారణ మందులు ఉచితంగా తీసుకోవాలన్నారు. 496 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మారుతి రావు తెలిపారు.డాక్టర్ భార్గవ చిన్నపిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ వెంకటేశ్వర్లు వైజాగ్ ఆరోగ్య కేంద్రం కేంద్రానికి సంబంధించి డాక్టర్ సాయి ప్రియాంక డాక్టర్ సబిహ సుల్తానా పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో

ఆర్‌టిసి డిపో ఎదుట ధర్నా



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు


ప్రజాశక్తి-నెల్లూరు

ఆర్‌టిసి ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనమైన నాటి నుంచి డిపో మేనేజర్ కార్మిక, ఉద్యోగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారంటూ ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రధాన ఆర్‌టిసి 1,2 డిపోల ఎదుట ఉద్యోగ, కార్మికులు నిరసన చేపట్టారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు షేక్ జిలానీబాషా, రాష్ట్ర డిప్యూటి జనరల్ సెక్రటరీ కట్టా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసుకున్న నాటి నుంచి ఉద్యోగుల పరిస్థితి దారుణంగా తయారైపో యిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జివో నెం . 70, 71 లను విడుదల చేసి మేనేజర్‌కు అపరిమితమైన అధికారాలు కట్టబెట్టడంతో ఉద్యోగులను అక్రమంగా శిక్షించడం, అణిచివేతకు గురిచేస్తుందన్నారు. ఈ జిఒలు ప్రభుత్వం విడుదల చేయడంతో 2 డిపో మేనేజర్ ఇటీవల డ్రైవర్లను విపరీతంగా వేదింపులకు గురిచేస్తున్నారన్నారు. డిపో మేనేజర్ వ్యవహార శైలిలో మార్పు రానిపక్షంలో తమ ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి టి దశరథ , మహిళా జిల్లా కన్వీనర్ డి రాజమ్మ, నెల్లూరు వన్ డిపో అధ్యక్షులు ఉడుత. వెంకటేశ్వర్లు కార్యదర్శి ఎస్ జయ రామయ్య , నెల్లూరు 2 డిపో ఉపాధ్యక్షులు షేక్ మౌలా సాహెబ్ , కార్యదర్శి కే చంద్రయ్య ప్రసంగించారు.

ఉలవపాడు అభివృద్ధిపై దృష్టిసారించాలి : సిపిఎం

ప్రజాశక్తి-ఉలవపాడు, కందుకూరు

జాతీయ రహదారికి దగ్గరగా ఉన్న ఉలవపాడు మండల కేంద్రం అభివద్ధిపై నేటికీ పాలకులు దష్టి సారించలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు విమర్శించారు. నెల్లూరు జిల్లా సమగ్రాభివద్ధి సాధన కోరుతూ ఈనెల 2వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జిల్లాలో జరుగుతున్న పాదయాత్ర మంగళవారం ఉదయం ఉలవపాడు మండలంలోని చాకిచర్ల, సుబ్బరాయుడు సత్రం, ఉలవపాడు, ఆత్మకూరు గ్రామాలలో పర్యటించింది. ఉలవపాడు చేరిన పాదయాత్రకు స్థానిక సిపిఎం నాయకులు, సిఐటియు అనుబంధ రంగాలైన ఆటో, అంగన్‌వాడీ, పంచాయతీ కార్మికులు పోలీస్ స్టేషన్ వద్ద స్వాగతం పలికారు. ఉలవపాడు మండల కేంద్రంలో ర్యాలీ జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. సింగరాయకొండ బస్టాండ్‌లోని ఆటో స్టాండ్ వద్ద సభ జరిగింది. ఈ సభకు సిపిఎం ఉలవపాడు మండల కార్యదర్శి జివిబి కుమార్ అధ్యక్షత వహించారు. సభలో పాల్గొన్న పాదయాత్ర బందం నాయకులకు ఇండ్ల స్థలాలపై గిరిజనులు, తమను రెగ్యులర్ చేయించాలని అంగన్వాడీలు, తక్కువ వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నారని పంచాయతీ కార్మికులు అర్జీలు ఇచ్చారు. అనంతరం బందం నాయకులు మూలం రమేష్, మాదాల వెంకటేశ్వర్లు పాదయాత్ర ఉద్దేశ్యాన్ని సభలో మాట్లాడారు. పాలకులు ఎవరున్నా జిల్లాను పారిశ్రామికంగా అభివద్ధి చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శి స్తున్నారని విమర్శించారు. సిపిఎం జిల్లా నాయకులు కత్తి శ్రీను వాసులు,జి.శేషయ్య,ఎస్. కె మస్తాన్ బి, పి పెంచలయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ కే రెహనా బేగం, సిపిఎం కందుకూరు నియోజకవర్గ నాయకులు జి వెంకటేశ్వర్లు, సిఐటియు ఉలవపాడు మండల అధ్యక్ష కార్యదర్శులు వాకా.లాతారెడ్డి, ఎస్. డి. గౌస్ బాషా, సిపిఎం మండల నాయకులు కొమరగిరి శేషమ్మ, కే వెంకటేశ్వర్లు, పొట్లూరు రవి, ఏలూరి నాగార్జున, దువ్వూరి జాన్, అంగన్వాడి యూనియన్ లీడర్ సిహెచ్ ఇందిరావతి, ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి డి కోటేశ్వరరావు,ఆటో నాయకులు ఎస్. కె. సుల్తాన్ ఉన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ఐటిఐలో ప్రవేశాలకు

దరఖాస్తుల ఆహ్వానం

కందుకూరు : కందుకూరు ప్రభుత్వ పారి శామిక శిక్షణా సంస్థ 2023-2024 సంవ ఏడా దికి గానూ మొదటి, రెండో, మూడో, నాలుగో విడత వివిధ ట్రేడుల్లో చేరగా మిగిలిన ఖాళీ సీటులకు ఐదో విడత ప్రవేశాల కోసం ఆన్ లైన్ ద్వారా (వెబ్ సైట్) దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు ప్రిన్సిపాల్.జె .హెచ్.హర్షవర్ధన్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు వెబ్ సైట్ ద్వారా ఈనెల7 సాయంత్రం 6:00 గం:లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

నరేంద్రవాసుకు డాక్టరేట్ ప్రదానం

నెల్లూరు అర్బన్ : ఆసియా వేదిక్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రం హోసూరులోని హోటల్ క్లరిస్టాలో సామాజిక సేవలలో కషి చేసిన వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ అందజేశారు. గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం, పచ్చల తాడిపర్రు గ్రామానికి చెందిన లావు నరేంద్ర వాసు భారతీయ నౌకలో ఒక సమర్పిత సైనికుడు. మరో పక్క ప్రవత్తిగా సామాజిక హితం కోరుతూ తనకు వచ్చిన జీతంలో వివిధ రకాల సహాయ సహకారాలు అందిస్తున్నారు. ముఖ్యంగా కరోనా కష్ట సమయంలో ఎంతో మందికి సహాయం చేశారు. నరేంద్ర వాసు లావు సేవల్ని ప్రశంసిస్తూ ఆయనకు సామాజిక సేవలో ఆన్ లైన్ ద్వారా గౌరవ డాక్టరేట్ ఇవ్వడం జరిగింది. లావు నరేంద్ర వాసును పలువును అభినందించారు.

నేడు శాంతి ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఉమ్మడి నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ, జనసేన, సిపిఐల ఆధ్వర్యంలో నేడు సాయంత్రం 4.00 గంటలకు శాంతియుత ర్యాలీని జయప్రదం చేయాలని నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ కోరారు. నెల్లూరు నగరంలోని వీఆర్సీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి గాంధీ మహాత్ముని విగ్రహం వరకు కొనసాగుతుందని తెలిపారు. గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్న అనంతరం బాపుకు చెబుతాం కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ర్యాలీలో ప్రజాస్వామ్యవాదులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా అఖిల పక్ష పార్టీల నాయకులు, టిడిపి, ఎన్టీఆర్, చంద్రబాబు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని, పార్టీలకి అతీతంగా అందరూ పాల్గొని అక్రమ అరెస్ట్ ను ఖండించాలని పిలుపునిచ్చారు.

లఖింపూర్ ఖేర్ ఘటనలో

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి

అజయ్ మిశ్రాను అరెస్టు చేయాలి

సంయుక్త కిసాన్‌మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్



నెల్లూరు కలెక్టరేట్ వద్ద...

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని ప్రయత్నించిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ రైతు సంఘాలు పోరాటం చేస్తున్న సమయంలో లఖింపూర్ ఖేర్ ఘటనకు కారకుడైన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను కేసులో చేర్చి అరెస్ట్ చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా -జిల్లా కార్మిక సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. సంయుక్త కిసాన్ మోర్చా, జిల్లా కార్మిక సంఘాల ఐక్యవేదికలు ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో రైతు సమాఖ్య అధ్యక్షులు కొటిరెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో రైతు సంఘాల ఏడాది పాటు పోరాటం చేశాయన్నారు. ఈ ఆందోళనల సందర్భంగా 2021 అక్టోబర్ 3న యుపిలోని లఖీంపూర్ ఖేర్ జిల్లాలో రైతులు శాంతి యుతంగా చేస్తున్న ప్రదర్శనపై కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశీస్ మిశ్రా మద్యం మత్తులో తన కారును వేగంగా నడుపుతూ రైతులపైకి పోనిచ్చారన్నారు. ఈ ఘటనలో నలుగురు రైతులు, ఒక మీడియా మిత్రుడు మరణించారన్నారు. ఈ ఘటనకు కారణమైన వారిని పోలీసులు ఇప్పటి వరకు అదుపులోకి తీసుకోలే దన్నారు. ఈ ఘటనకు వత్తాసు పలికిన అజాయిమిశ్రను కేసులో చేర్చి పోలీసులు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన రైతు కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే నష్ట పరిహారం అందజేయాలన్నారు. ఈ ఘటనకు గుర్తుగా సంయుక్త కిసాన్‌మోర్చా, జిల్లా కార్మిక సంఘాల ఐక్యవేదికలు బ్లాక్ డేను పాటిస్తున్నా యన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి.గోపాల్, రైతు సంఘం జిల్లా నాయకులు గంగపట్నం రమణయ్య మాట్లాడుతూ 2020, 2021 సమయంలో ఏడాది పాటు రైతులు కేంద్రం పెట్టిన 3వ్యవసాయ నల్ల చట్టాలు 2020 విద్యుత్ సవరణ బిల్లును ఎత్తి వేయాలని ఆందోళన చేసారని ఫలితంగా ప్రధాన మంత్రి వాటిని రద్దు చేశారన్నారు. రద్దు చేసారనే సమయంలో పంటలకు మద్దతు ధర అందేలా గ్యారంటీ చేస్తూ చట్టం తెస్తామని వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు బిగించం అని వాగ్దానం చేసారని ఇప్పటికి అమలు చేయలేదన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్, ఏఐటియుసి నాయ కులు ఆంజనేయులు మాట్లాడుతూ ఆందోళనలు చేస్తున్న సమయంలో పోలీసులు 80 వేల మంది రైతుల పైట్టిన కెడులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఇంకా రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి సునీత పాల్గొని ప్రసంగించారు. అనంతరం కిసాన్ సంయుక్త మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సిఐటియు నాయకులు అల్లాడి గోపాల్, కిన్నెర కుమార్, రైతు సంఘాల, వ్యవసాయ సంఘాల నాయకులు చంద్రమౌళి, జొన్నలగడ్డ వెంకమరాజు, రైతు నాయకులు షా నవాజ్ పాల్గొన్నారు.


ముత్తుకూరు : స్థానిక ముత్తుకూరు తహశీల్దార్ కార్యాలయంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ బ్లాక్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్మిక సంఘం నాయకులు గడ్డం అంకయ్య, బ్రహ్మదేవి మోహన్ రావు, దుంపల ఏడుకొండలు, నక్క రాధయ్య, నాగరాజు, తదితరులు మాట్లాడారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.



బుచ్చిరెడ్డిపాలెంలో..

వెంకటాచలం : నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా అఖిల భారత కిసాన్ సభ వెంకటాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో బ్లాక్ డే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఓ. వి.కష్ణయ్య, మొంగర చెంచు రామయ్య, పొట్టే పాలెం సుధాకర్, తోలికొండ వేణు, వెలగంధ వెంకటేశ్వర్లు, పత్రా వెంకయ్య, షేక్ సిరాజ్ ,ఉడత శ్రీనివాసులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాలెంలో.. మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట కేంద్ర ప్రభుత్వం బిజె పి అనుసరిస్తున్న రైతంగా, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై మూడు నల్ల చట్టాలను,4లేబర్ కోడ్ చట్టాలను,2020, విద్యుత్ చట్ట సవరణ రద్దుపై ఢిల్లీ రైతంగా పోరాటంలో అమరులైన నలుగురు రైతులు టివి ఛానల్ విలేకరిలకు నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని, రైతులపై పెట్టిన కేసులు,ఎత్తివేయాలని, వారి మరణానికి కారణమైన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశీష్ మిశ్రా పై కేసు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు, గండవరపు శ్రీనివాసులు, బిళ్ళ రఘురామయ్య, పోతంశెట్టి శ్రీనివాసులు, పుత్తేటి మల్లికార్జున, గండవరపు ప్రవీణ్, మల్లికార్జున, తంబీ రమణయ్య, తాటిబోయిన మస్తాయ్య, గరికపాటి సురేష్, రైతులు పాల్గొన్నారు.



ముత్తుకూరులో..



తోటపల్లిగూడూరులో..

తోటపల్లిగూడూరు : రైతు ఉద్యమం సందర్భంగా రైతులపై నమోదు చేసిన కేసులన్నింటిని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం, సిఐటియు డిమాండ్ చేశాయి. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ మంగళవారం తోటపల్లిగూడూరు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాలు సంయుక్తంగా బ్లాక్ డే కార్యక్రమం నిర్వహించారు. మండల నాయకులు వేగూరు వెంకయ్య, రాజా, పచ్చ మధు మాట్లాడారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు కాల్తి రెడ్డి రమణమ్మ, బండి శౌరి, ఈపూరు లక్ష్మయ్య, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశీన పరశురామయ్య, పార్టీ కార్యకర్తలు, రైతులు, కొరివి నరసయ్య, ప్రభావ తమ్మ, చిన్న భయ్యా, రమణమ్మ, చిరంజీవి పాల్గొన్నారు.

'మేయర్'ను మేమే తీసుకొచ్చాం..!

సిఎంతో మేయర్ దంపతులు భేటి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : మేయర్ స్రవంతి, ఆమె భర్త జయవర్ధన్ మంగళవారం తాడేపల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయంలో కలిశారు. వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో వెళ్లి సిఎంను కలిశారు. ఇదే సమయంలో కొందరు నేతలు ముఖ్యమంత్రిని కలిశారు. మేయర్ దంపతులు వైసిపి నుంచి ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి వైపు వెళ్లారు.అక్కడ జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో వారే తిరిగి వైసిపిలోకి వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో కొందరు మిత్రుల ద్వార, మరికొందరు వైసిపి నేతలను కలిసి సజ్జల రామకృష్ణారెడ్డిని కలిశారు. ఆ సమయంలో ముఖ్యమంత్రిని కలవాలని ప్రయత్నం చేసినా ఆయన విదేశాలకు వెళ్లడంతో కుదరలేదు. స్థానిక పార్టీ నేతలను కలిసి పార్టీలో పనిచేయాలని పార్టీ పెద్దలు చెప్పారు. పార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసి పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఉండడం, 2024లో ఎంపిగా పోటీ చేస్తుండడంతో వేమిరెడ్డి అందరినీ దగ్గరుండి కలుపుకుపోతున్నారు. నగర పరిధిలోని ఆదాల ప్రభాకర్‌రెడ్డి, అనిల్ కుమార్‌యాద్‌ను కలిశారు. ముఖ్యమంత్రి వద్ద తమ సత్తా చాటడానికి కొందరు నేతలు మేయర్ దంపతులను మేమే తిరిగి పార్టీలోకి తీసు కొచ్చామని చెప్పేప్రయత్నాలు చేస్తున్నారు. కోటంరెడ్డితో అత్యంత సన్ని హితంగా ఉన్న వారు బయటకు రాడానికి అనేక కారణాలు కనిపి స్తున్నాయి. వ్యక్తిగత కారణాలు అందులో కీలకంగా ఉన్నాయి. దీనిని కొం దరు వైసిపి నేతలు తమ ఖాతాల్లో వేసుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.



సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి మేయర్ దంపతులు, పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు

సిఎంతో మేయర్ దంపతులు భేటి..!

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మేయర్ దంపతులు కలిశారు. ఆపార్టీ నేతల వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దగ్గరుండి తీసుకెళ్లినట్లు తెలిసింది. నెల్లూరు నగర అబివృద్ధికి నిధులు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరినట్లు తెలిసింది. పార్టీ కోసం పనిచేయాలని, మీ బాధ్యత తాను తీసుకుంటాననని చెప్పినట్లు సమాచారం. ఇదే సమయంలో వైసిపి సీనియర్ నేత సన్నపురెడ్డి పెంచలర్‌రెడ్డి కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. జగన్ యువసేన పేరుతో తొలుత జిల్లాలో కార్యక్రమాలు ప్రారంభించింది పెంచల్‌రెడ్డి, పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆయనకు ప్రాధాన్యత పదువులు దక్కలేదు. ఇప్పుడు సిఎంను కలవడంతో ఏదో జరుగుతుందనే అభిప్రాయం కలుగుతుంది. సిఎంను కలిసిన వారిలో ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ ఉన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా పార్టీ పిలుపుమేరకు బాబుతో నేను కార్యక్రమాన్ని కందుకూరు పట్టణంలో 3వరోజు నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. పామూరు బస్టాండు నుంచి 26వ వార్డు కేసరిగుంట కాలనీ వరకు ప్రచారం చేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో యువత భవిష్యత్తు ఆందోళనగా మారిందన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, నాయకులు చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, రాయపాటి శ్రీనివాసరావు, కల్లూరి వెంకటేశ్వర్లు, దామా రాంబాబు, పొన్నగంటి వెంకట్రావు, శ్రీరామమూర్తి, పాండురంగారావు, ఉప్పుటూరి విష్ణు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, ఉన్నం కొండలరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-కందుకూరు

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కందుకూరు నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 21వ రోజుకు చేరాయి. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన దీక్షల్లో మాదిగ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీక్ష ముగింపు సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల్లో అభివద్ధి, సంక్షేమాల పాలనకు స్వర్గీయ నందమూరి తారకరామారావు బీజం వేశారని, తర్వాత చంద్రబాబు నాయుడు ఆ వారసత్వాన్ని కొనసాగించారన్నారు. మాదిగల కోసం ప్రత్యేకంగా కాలనీల నిర్మాణం, బలహీన వర్గాల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, భూముల పంపిణీ, మహిళలకు సమాన హక్కులు లాంటి అనేక పథకాలను ఎన్టీఆర్ అమలు చేశారని గుర్తు చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, నియోజకవర్గ క్రిస్టియన్స్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, వలేటివారిపాలెం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గురజాల బెంజిమెన్ , నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అక్కిలిగుంట ప్రకాశం , నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి అంగు లూరి చినకొండయ్య , కందుకూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి దువ్వూరి రమేష్ చంద్ర , ఉచ్చులూరి సుకుమార్ , పూండ్ల పెంచలయ్య , ఉలవపాడు మండల ఎస్సీ అధ్యక్షులు రావినూతల రమేష్ , జాన్ వెస్లీ, లింగసముద్రం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్లూరి మసలయ్య నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, చిలకపాటి మధుబాబు, ముచ్చు వేణు, షేక్ సలాం ఉన్నారు.



గంధమహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-మర్రిపాడు : పవిత్ర పుణ్య క్షేత్రమైన ఎఎస్‌పేట దర్గాలో అక్టోబర్ 11న జరిగే 250వ ఉరుసు గంధమహోత్సవ గోడ పత్రికను బ్రాహ్మణపల్లిలోని ఎంఎల్‌ఎ నివాసంలో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ఈ గంధమహోత్సవానికి అనేక రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారని తెలిపారు. వారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసేందుకు ముందుగానే సమీక్షలు నిర్వహించామని, ఎవరు ఏ పనులు చేయాలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వారికి సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి, నీరు, ట్రాఫిక్, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర అంశాలపై ముందుగానే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. దానిపై తామందరం కలిసి సమీక్ష నిర్వహించుకుందామని వారికి సూచించారు. [illegible]

అథ్లెటిక్స్‌లో శ్రీ చైతన్య విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కావలి : గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించి అండర్ -18 విభాగం 'హేమర్ త్రో'లో మూడవ స్థానాన్ని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి మీనంగారి నవదీప్ చేజిక్కించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అభినందన సభను నిర్వహించి విద్యార్థిని, ఫిజికల్ డైరెక్టర్ కురపాటి వెంకటేశ్వర్లను ఘనంగా అభినందించారు. ఈ మెడల్ సాధనకు పాఠశాల స్థాయి నుండి కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ కె.జీవన్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీధర్ వెంకయ్య, డైరెక్టర్స్ పీవీఎస్ ప్రసాద్,ఎం కొండయ్య, కళాశాల గౌరవ సలహాదారులు నందనవనం మధుసూదనరావు, కళాశాల ప్రిన్సిపాల్ టీవీ లక్ష్మీకర్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం బాపూజీ నగర్‌లో కమ్యూనిటీ సెంటర్‌లో 30 మొక్కలు నాటారు. కార్యక్రమంలో సంయుక్త సేవాసంస్థ సభ్యులు బుర్రా రఘుకుమార్ రెడ్డి, ఎమ్ అజితోబాబు, గంధం ప్రసన్నాంజనేయులు, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాషా, సంస్థ వలంటీర్ మువ్వల దుర్గారావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బుర్రా రఘుకుమార్ రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా నేటికి 1,710 మొక్కలు నాటినట్లు తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడానికి కృషి చేస్తున్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రను అభినందించారు.

పాఠశాలలో తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉర్దూ, తెలుగు పాఠశాలను మంగళవారం ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలీ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జరుగుతున్న సంగ్రహణాత్మక మూల్యాంకనం-2 పరీక్షలను చదువుకుంటున్న విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్య నైపుణ్యాలను తెలుగు గణితంను పరిశీలించి విద్యార్థుల సామర్థ్య తరగతి స్థాయి కంటే ఎక్కువగా ఉన్నందున ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎనికె సర్వార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విఎస్‌యు తీరుకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : డిగ్రీ 2,4 సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయకుండానే 5వ తేదీ నుండి డిగ్రీ ఇన్‌స్టంట్ పరీక్షలు నిర్వహించడం సరైనది కాదని విక్రమ సింహపురి యూనివర్సిటీ తీరుకు నిరసనగా ఎవిఎస్ నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి బిఎస్ఆర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎబివిపి ఆత్మకూరు నగర కార్యదర్శి భరత్ మాట్లాడారు. ఆత్మకూరు భాగ్ కన్వీనర్ ప్రవీణ్ కుమార్, నగర సహాయ కార్యదర్శులు కిషోర్, ప్రశాంత్, వినయ్, చౌదర్య తదితరులున్నారు.

పట్టాల కోసం తహశీల్దారుకు అర్జీలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : సాగులో ఉన్న రైతులకు పట్టాలిచ్చేందుకు గ్రామస్తుల ద్వారా అర్జీలు స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున తెలిపారు. మండలంలోని తూర్పు రాంపీడ్లు, కనియంపాడు, వరికుంటపాడు, రామాపురం, విరువూరు తదితర గ్రామాలలో మంగళవారం రెవెన్యూ గ్రామ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో ఆయన సాగులో ఉన్న రైతుల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సాగులో భూమికి పట్టాలు అందించే వినూత్న కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కొత్తవంగల్లులో 'బాబుతో నేను'

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని కొత్త వంగల్లు గ్రామంలో కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ప్రతి అడుగు ప్రజలకోసం కార్యక్రమంలో భాగంగా 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రం పంచి ప్రచారం చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి, చక్కా మధుసూధన్ రావు, మాజీ సర్పంచ్ చక్కా నారాయ, వేమూరు పాపారావు, మన్నేపల్లి భక్తవత్సలు, పసుపుల సాయి సుమన్, దార్ల రాజశేఖర్, వడ్డీ శీను, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిపల్లి కాలువ పరిశీలన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం నగరంలోని 4, 10, 11, 12, 15 వార్డులలో ప్రవహించే గుడిపల్లి కాలువలో పూడికలు ఎక్కువ కావడంతో సమస్యను వైస్ పర్సన్ మోర్ల సుప్రజా మురళీ దృష్టికి కౌన్సిలర్లు తీసుకెళ్లారు. వైస్ పర్సన్ సూచనల మేరకు నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి గుడిపల్లి కాలువలను పరిశీలించారు. గుడిపల్లి కాలువలలో ఉన్న పూడికను త్వరలో తీస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

డిబిఎస్‌లో సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ

ప్రజాశక్తి-కావలి : మద్దూరుపాడులోని డి.బి.ఎస్. కళాశాలలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ అకాడమి, నంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు సాఫ్ట్ స్కిల్స్‌పై ఫైనలియర్ విద్యార్థులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. మహీంద్ర గ్రూప్‌నకు చెందిన నంది ఫౌండేషన్ ఈ కళాశాలలో ఫైనలియర్ విద్యార్థులకు ప్లేస్మెంటుకు కావల్సిన శిక్షణ తరగతులు నిర్వహించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో నంది ఫౌండేషన్‌కు చెందిన పవన్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.రావు, కళాశాల ఎ.ఒ రమేష్‌బాబు, ఇ.సి.ఇ. హెచ్.ఒ.డి. వేణుగోపాల్, శ్యామ్‌సుందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ గవర్నర్ పర్యటన



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో మంగళవారం లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వై.నాగేశ్వరావు చౌదరి పర్యటించారు. ఆత్మకూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పలు కార్యక్రమాలను ప్రారంభించి, క్లబ్ కార్యకలాపాలను పరిశీలించారు. జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ మొదట నెల్లూరు - ముంబై జాతీయ రహదారి సమీపంలో ఆంజనేయ స్వామి దేవస్థానం ఎదుట లయన్స్ క్లబ్ నేమ్ బోర్డ్‌ను ప్రారంభించారు. అనంతరం ఏకలవ్య నగర్‌లో పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. శిశు మందిరం పాఠశాలలో కుర్చీల పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కేబినెట్ సెక్రటరీ, ట్రెజరర్, రీజినల్ చైర్మన్, జోన్ చైర్మన్, క్లబ్ నిర్వాహక సభ్యులు విచ్చేశారు.

దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మేరీ మాతి - మేరా దేశ్ కార్యక్రమాన్ని పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను, భారత సైన్యంలో పనిచేస్తూ యుద్ధాల్లో ప్రాణాలర్పించిన వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలలో ముఖ్యంగా విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి ఎ.మహేంద్ర రెడ్డి, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

3రోజులుగా పని చేయని ఎటిఎం

ప్రజాశక్తి-కావలి : కావలి కెనరా బ్యాంకు ఎటిఎం గత మూడు రోజులు నుండి పనిచేయడం లేదని పట్టణ ప్రజలు వాపోతున్నారు. బ్యాంకు సిబ్బందిని ప్రశ్నిస్తే టెక్నికల్ సమస్య అని సమాధానం చెబుతున్నారని తెలియజేశారు. జీతాల సమయంలో ఎటిఎంలో క్యాష్ లేకపోవడం సిబ్బంది నిర్లక్ష్యమని విమర్శించారు. అంతేకాకుండా క్యాష్ కౌంటర్ వద్దవినియోగదారులకు కనీసం ఫ్యాన్ సౌకర్యం కూడా కల్పించలేదని వాపోయారు. ఇకనైనా కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ స్పందించి కావలిలోని కెనరా బ్యాంకు నందు వినియోగదారుల సౌకర్యార్థం ఒక ఫ్యాన్ లేదా ఎసి ఏర్పాటు చేయాలని ప్రపంచ మానవ హక్కుల అవగాహనా సంఘం (ఘ్రా) దక్షిణ కోస్తాంధ్ర రీజినల్ చైర్మన్ అబ్దుల్ అలీం డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కారానికి ఎస్‌డబ్ల్యుఎఫ్ నిరసన



కావలిలో...



ఉదయగిరిలో...



ఆత్మకూరులో..

ప్రజాశక్తి-కావలి

పెండింగ్‌లో ఉన్న ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్న ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం స్థానిక ఆర్‌టిసి డిపో ఎదుట ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు మాట్లాడుతూ డ్రైవర్లను మాములుగా టిమ్స్ డ్యూటీలకు తీసుకోవడం మానుకోవాలన్నారు. 1/2019 సర్క్యులర్‌ను అన్ని డిపోల్లో విధిగా అమలు చేయాలన్నారు. కెఎంపిఎల్- ఈపికెపై వేధింపులు మానుకోవాలన్నారు. లీవ్ పొజిషన్‌ను మెరుగు పరచాలన్నారు. గ్యారేజీలో బస్సులకు సరిపడా టూల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అన్నిరకాల బకాయిలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు డి ఆర్ రెడ్డి, ఎం.ఎ.బేగ్, వి.వి.రెడ్డి, జి.వాసు, పి.ఎన్.రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆర్‌టిసి ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వాటిపై ఎస్‌డబ్ల్యుఎఫ్ అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మంగళవారం స్థానిక డిపో ఎదుట కార్మికులతో నిరసన చేపట్టి వారు మాట్లాడారు. ఉద్యోగ భద్రత గాలిలో దీపంలా తయారైందని ఉద్యోగులకు ఎంతోకొంత రక్షణగా ఉన్న 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం జారీచేసిన రెగ్యులేషన్ వల్ల ఉద్యోగులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. రెగ్యులేషన్ పేరుతో జి.ఒ. నెంబర్ 70, 71 పేరుతో 1963 నాటి బానిస రెగ్యులైజేషన్‌లను అమలు చేయాలని చూస్తూ కార్మికులపై హుకుం జారీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జి.ఒ. నెంబర్ 70, 71లను రద్దు చేసి 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయాలన్నారు. ఆర్థిక బకాయిలు అనేక సంవత్సరాల పెండింగ్‌లో ఉన్న ఆర్‌పిఎస్ 2017 బకాయిలు, ఎస్ఆర్‌బిఎస్, ఎస్‌బిటి 2020 నుండి రావాల్సిన లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిలను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. డిపోలో ఉద్యోగులు అనేక సమస్యలతో విధులు నిర్వర్తిస్తూ నిత్యం కెఎంపిఎల్ వేధింపులకు గురవుతున్నారని ఆవేదన చెందారు. ఎర్నింగ్ సెక్షన్‌లో డ్రైవర్, కండెక్టర్లు కూర్చోవడానికి లేకుండా ఉన్న బెంచీని తీసివేశారు. చిన్న చిన్న డ్యామేజీలకు ఛార్జ్‌షీట్లు ఇచ్చి రికవరీ చేస్తున్నారని దీర్ఘకాలంగా ఎడిసిలు లేక కండక్టర్ ఒడిల వల్ల ఎడిసిలకు, కండక్టర్లకు లీవు పొజిషన్ లేక ఇబ్బందులు పడుతున్నారు. గ్యారేజీలో నాణ్యమైన టూల్స్, స్పేర్‌పార్టులు అందించడం లేదన్నారు. నాసిరకమైన స్పేర్‌పార్టులను వినియోగించడం వల్ల లైన్లో బస్సులు ఆగితే మెకానిక్‌లను బాధ్యులను చేయడం మానుకోవాలని, వారిపై వేధింపులు ఆపాలని పైసమస్యల పరిష్కారానికి ఈ నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో డిపో అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ఆర్‌టిసి డిపోలో సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిపో మేనేజర్ కరిముల్లాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆత్మకూరు డిపో నుండి ఉదయగిరికి రిలీవ్ చేసిన డ్రైవర్లను తిరిగి ఆత్మకూరు డిపోకు రప్పించి లీవ్ పోసిబెన్ మెరుగుపరచాలన్నారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. డ్రైవర్లపై కెఎంపిఎల్ వేధింపులు మానుకోవాలన్నారు. క్యాష్ కౌంటర్‌లో రూఫ్ సీలింగ్ మరమ్మతులు చేయించాలని, నగదు పెట్టుకునే సౌకర్యవంతమైన క్యాష్ టేబుల్‌ను సమకూర్చాలన్నారు. పిడిటి ఉద్యోగలను నష్టం కలిగించే జిఒ నెంబర్ 70, 71లను రద్దు చేసి 1/2019 సర్క్యులర్‌ను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. అన్ని రూటల్లలో రోడ్డు కండీషన్, ట్రాఫిక్ కండిషన్ ఆధారంగా రూట్ సర్వే జరిపి రన్నింగ్ టైం నిర్ణయించాలని, అవసరం ఉన్న మహిళా కండక్టర్లకు చైల్డ్ కేర్ లీవ్ మంజూరు చేయాలన్నారు. కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఆర్థికపరమైన బకాయిలను త్వరగా చెల్లించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఎన్.భాస్కర్, అధ్యక్షుడు పి.పెంచలరావు, కోశాధికారి ఎం.చెన్నయ్య, ప్రచార కార్యదర్శి షేక్ మహ్మదాలీ, రీజనల్ బాధ్యులు యు.నరసింహులు, డి.తాతారావు, షేక్ ఖాజారంతుల్లా, వెంగళరావు, ఎన్.హజరత్తయ్య, ఇ.సుంద రయ్య, ఎన్ ఎస్ రెడ్డి, కె దిలీప్‌కుమార్, ఎఎస్ వాసులు, షేక్ షబ్బీర్, కె.రవీంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బ్లాక్ డే విజయవంతం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులో మంగళవారం బ్లాక్ డే విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె బాబు, వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా కమిటీ సభ్యులు బట్టా పెద్దబ్బయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హరి, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు అహ్మద్, చాన్ బాషా, కౌలు రైతు జిల్లా కమిటీ సభ్యులు బుజ్జయ్య కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బారావు, కెవిపిఎస్ నాయకులు మోహన్, మహిళా సంఘాల బాధ్యులు ఫాతిమా, రమణమ్మ, మీరబీ, రాజేశ్వరి, జ్యోతి, ప్రజా సంఘాల నాయకులు రమేష్, కాలేషా పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పరిశీలన

ప్రజాశక్తి-సంగం

కొండ వద్ద జరుగుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలను మంగళవారం హౌసింగ్ ఎఇ కరీముల్లా అకస్మిక తనిఖీ చేశారు. పనుల తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. నాణ్యతలో తేడా లేకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణాలలో నాణ్యతలో రాజీపడకుండా నిర్మాణాలు చేపడుతున్నా మన్నారు. కాలనీలలో నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి జగనన్న ఇళ్ల నిర్మాణాలపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. డిసెంబర్ నెలాఖరు నాటికి జగనన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ రసూల్ పాల్గొన్నారు.

పలుచోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష



ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని సింగన పల్లి సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని తహశీల్దార్ ఆనందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఊపిరితిత్తులు, గుండె, మహిళలకు ప్రత్యేక స్పెషలిస్టు మహిళా డాక్టర్లు, కంటి పరీక్షలు, బిపి, సుగర్ పలురకాలు వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య సురక్ష పథకంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాసులు నాయుడు, సింగనపల్లి, నాగినేనిగుంట సర్పంచులు రాచాల గీత, చేజర్ల సంతోషమ్మ, నాయకులు రాచాల శ్రీనివాసులు యాదవ్, కాశిరెడ్డి, మీరావలీ, ఖాన్సావలీ వెంకట్ రెడ్డి, గుర్రం పెగళ్లపాడు సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, ఏపిలిగుంట ఎంపిటిసి సుశీలమ్మ, ఎంపిడిఒ మస్తాన్ ఖాన్, ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్, వైద్య, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి-దగదర్తి : పేద ప్రజలకు కార్పొరేట్ హాస్పిటల్‌ల్లో మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మొట్టమొదటిసారిగా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అన్నారు. అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆరోగ్యశ్రీ పథకంలో అనేక కొత్త రోగాలను చేర్చారని తెలిపారు. మండలంలోని చెన్నూరు పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతమంది నిరుపేదలు వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకొని వచ్చి ఎంతమంది ప్రాణాలు నిలిపిన దాత రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. అయినా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇంకా మంచి చేయాలని ఉద్దేశంతో గ్రామంలోని హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేశారని తెలిపారు. హెల్త్ క్లినిక్‌లో డాక్టర్ ఇద్దరు నర్సులు అందుబాటులో ఉంటారన్నారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ రెండు రోజుల కిందట వడ్డెరకు చెందిన పదేళ్ల బాలికకు కిడ్నీ, లివర్ చెడిపోయాయని ఆపరేషన్ చేయాలంటే రూ.20 లక్షలు ఖర్చు అవుతుందని తల్లిదండ్రులకు డాక్టర్ చెప్పడంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో వారు తన దగ్గర వచ్చాని తెలిపారు. ఈ విషయమై స్థానిక ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి తీసుకొని వెళ్లడంతో చెన్నైలో ఉన్న విజయ హాస్పిటల్ బాలిక చికిత్స తీసుకుంటున్న విషయాన్ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పెద్ద మనసు చేసుకొని సిఎం మాట్లాడి ఆ బాలికకు ప్రభుత్వం నుంచి రూ.20 లక్షలు సాయం అందించినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని నియోజకవర్గంలో రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని గెలిపించు కోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ విజయ్ కుమార్, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని ఆముదాల దిన్నె గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ కార్యక్రమంలో ఆముదాలదిన్నె, మన్నంగిదిన్నె గ్రామల ప్రజల ఆరోగ్య సమస్యలు గురించి ఆరా తీశారు. అనంతరం ఎంఎల్‌ఎ సతీమణి ఆదిలక్ష్మి చేతుల మీదగా బాలింతలకు పౌష్టిక ఆహారం కిట్లను అందజేశారు. ఎంపిడిఒ ఎవి కృష్ణమోహన్, ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, ఆముదాలదిన్నె సర్పంచ్ బ్రహ్మానందం, మన్నంగిదిన్నె సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ శ్రీనివాసులు, ఎపిఎం కాంతారావు, ఆముదాలదిన్నె, మన్నంగిదిన్నె గ్రామస్తులున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు పంచాయతీ రాజావీధిలో ఉన్న ఎంపిపి పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ పి.అనిత ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు పాల్గొని మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోగోలు మండలంలో జరుగు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలను పరీక్షించేందుకు ప్రత్యేక డాక్టర్లు ప్రభుత్వం నియమించిందని, పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకట సుబ్బారావు, డాక్టర్ సీమా తప్సం, జెడ్‌పిటిసి మద్దిబోయిన కీర్తన, సీనియర్ నాయకులు పర్రి అంకుల య్యా, యువత నాయకులు మేకల శ్రీనివాసులు, నాయబ్ రసూల్, ఏకే సుందర్ రాజ్, ప్రసాదు, తోటపల్లి సాగర్, పి ఉదయ్ కుమార్, ఎంపిటిసిలు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని దువ్వూరు జెడ్‌పి హైస్కూల్లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఒ గోపి, డాక్టర్లు ప్రతిమ, శ్రీనివాసులు రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంపులో డాక్టర్లు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అధికారులు క్యాంపులో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా వివిధ రకాల హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశారు. వైద్య పరీక్షల అనంతరం ప్రజలకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. క్యాంపులో హెల్ప్ డెస్క్‌లను అధికారులు నిరంతరం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ గోపి మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సురక్ష క్యాంపులో స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైసిపి నాయకులు మధన్ మోహన్ రెడ్డి, దేవసహాయం, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలం పరిధిలోని సచివాలయం -1 పరిధిలో సామాజిక ఆరోగ్య కేంద్రం గవర్నమెంట్ హాస్పిటల్‌లో మంగళవారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర పంచాయతీ కమిషనర్ ఫణికుమార్ మాట్లాడుతూ జగనన్న సురక్ష ప్రతి ఇంటికి ఆరోగ్య భద్రత అని, కుటుంబంలోని ప్రతిఒక్క వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, వైసిపి నాయకులు నీలం సాయికుమార్, దండా కృష్ణారెడ్డి, సుధాకర్, దాసర పోలయ్య, షేక్ జంషీర్, స్థానిక కోపరేటివ్ సొసైటీ చైర్మన్ భక్తలరెడ్డి, కార్యకర్తలున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి :



మాట్లాడుతున్న ఎంపిడిఒ ఈశ్వరమ్మ

ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ దేవరకొండ . ఈశ్వరమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష అనే బృహత్తర కార్యక్రమం చేపట్టారని తెలిపారు. 3వ తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రతి పల్లెకు వచ్చి వైద్యులు ఇంటి ముందే పరీక్షలు చేస్తారన్నారు. కిష్టంపల్లి 5వ తేదీ, వెంగళరావు నగర్ 10న, జి చెరువుపల్లి 12న, ఉదయగిరి బిట్-1 19న, గుడినరవ 27న, నేలటూరు 3న, అప్ప సముద్రం 7న, బండగానిపల్లి 17, కొండాయపాలెం 21న, ఉదయగిరి బిట్ -2 25న ఉదయగిరి బిట్-3 31న ఇలా మండల పరిధిలోని అన్ని సచివాలయాల దగ్గర జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున అన్ని గ్రామ సచివాలయాల కార్యదర్శులు, వలంటీర్లు ఈ కార్యక్రమంపై పూర్తిగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

'ఉపాధి' పనులు పరిశీలన



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని నందవరంలో చెరువుకట్ట వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను డ్వామా పిడి వెంకటరావు మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు కొలతల ప్రకారం పనిచేస్తే రోజుకు రూ.272 వేతనం వస్తుందన్నారు. ప్రతిఒక్కరూ కొలతల ప్రకారం పని చేయాలని, అదేవిధంగా 100 రోజుల పనికి గానూ రూ.27,200 వేతనం పొందుతారని తెలిపారు. తక్కువ కొలతలతో పని చేస్తే కూలీ రూపంలో నష్ట పోతారని, ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం 6 నుంచి 11 లోపు పనులను పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయనవెంట ఇసి మల్లికార్జున్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ డిరవీంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ ఖాదర్‌బాషా, సర్పంచ్ తనయులు గాలిబోయిన రామ్మోహన్, ఉపాధి కూలీలు ఉన్నారు.

వరకట్న నిషేధ చట్టాన్ని పటిష్ట పరచాలి

ప్రజాశక్తి-కావలి : వరకట్న నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి సామాజిక రుగ్మతలను నివారించాలని సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. ఎందరో మహిళా మూర్తులు, మహిళా అభ్యుదయవాదులు పోరాడి సాధించుకున్న వరకట్న నిషేధ చట్టాన్ని 1961లో కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చినట్లు తెలిపారు. కట్నాలు ఇవ్వడం తీసుకోవడం చట్టరీత్యా నేరమని ప్రతి ఒక్కరూ వరకట్నం నిషేధ చట్టంపై అవగాహన పెంచుకొని ఆదర్శవంతంగా వివాహ వ్యవస్థను తీర్చిదిద్దాలని కోరారు. ఆడ మగ శిశువుల మధ్య వివక్షత లేకుండా బిడ్డలను పెంచాలని కోరారు.

జనసేనలో చేరికలు

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో 22వ వార్డులోని ప్రజలు స్వచ్ఛందంగా జనసేన పార్టీ కండువా కప్పుకొని స్త్రీలు, పురుషులు, యువత అత్యధిక సంఖ్యలో చేరుతూ ఉన్నారు. ఈ సందర్భంగా బుడంగుంట కాలనీకి ఇన్‌ఛార్జిగా రమణయ్యను, 22వ వార్డుకు షమీని ఇన్‌ఛార్జిగా నియమించి, వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సమ్మెను వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి, రిషికేష్ ప్రసంగించారు. నాయకులు కోఆర్డినేటర్ సుధీర్, రూరల్ ఇన్‌ఛార్జి వెంకటయ్య, నాయకులు మస్తాన్, ఆలా శ్రీనాథ్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, బాబురావు, ప్రవీణ్, వెంకటకృష్ణ, బ్రహ్మయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అప్పసముద్రంలో గ్రామసభ

ప్రజాశక్తి-ఉదయగిరి :



అర్జీ ఇస్తున్న దృశ్యం

భూమిలేని నిరు పేదలకు అప్ప సముద్రం పంచాయతీలో సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని అప్పసముద్రంలో కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ జగదీష్‌బాబు సూచనలతో అప్పసముద్రం గ్రామంలో సర్పంచ్ సమక్షంలో నిరుపేదల నుండి అర్జీలను స్వీకరించారు. ఇంతవరకు గ్రామంలో ఎటువంటి భూమిలేని అర్హులైన ప్రతిఒక్కరి నుండి 73 అర్జీలను సేకరించారు. వివిధ కారణాలతో అందుబాటులో లేని అర్హులైన వారు కార్యాలయానికి వచ్చి వినతిపత్రాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో విఆర్‌ఒ వెంకట్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

పబ్బులేటిపల్లిలో తాగునీటి కొరత

ప్రజాశక్తి-సీతారామపురం



నీటికోసం పడిగాపులు కాస్తున్న గ్రామస్తులు

మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామంలోని ప్రజలు తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో గ్రామంలో దోమలు తీవ్రత ఎక్కువగా ఉందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. తాగునీరు, పారిశుధ్య సమస్యలను తీర్చాలని అధికారులను కోరగా పంచాయతీలలో నిధులు లేవని తెలుపుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు కోసం ట్యాంకర్ల వెంబడి పరిగెత్తే పరిస్థితులు తలెత్తాయని, గంటల సేపు నిలబడుకున్న కనీసం అవసరాలకు కూడా నీరు సరిపడా అందడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు స్పందించి పబ్బులేటిపల్లి తాగునీరు, పారిశుధ్య సమస్య తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా వంతెన

- భయం గుప్పెట్లో వాహనదారులు

ప్రజాశక్తి-మర్రిపాడు



వంతెనపై ఉన్న గుంత

మండలంలోని కదిరి నాయుడు పల్లి వద్ద నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై కేతామన్నేరు బొగ్గేరుపై నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారింది. ఈ వంతెన శిథిలావస్థకు చేరడంతో వంతెనపై భారీగా గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరిగే అవాకాశం ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు గుంతల వద్ద ఎటువంటి హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదని వాపోయారు. వంతెనపై ఏర్పడ్డ భారీ గుంతలతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి వేళల్లో వంతెనపై ఆదమరచి వాహనం నడిపినా ప్రాణాలు గాలిలో కలసి పోతాయని వాహన దారులు ఆవేదన చెందారు. ప్రమాదాలు పొంచి ఉన్న అధికారులు మరమ్మతులు చేపట్ట కుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.